క్లుప్తంగా

ఆలయానికి భూమి విరాళం



నిజాంసాగర్(జుక్కల్): అంజనేయస్వామి ఆలయానికి భూమి విరాళం ఇచ్చి మహమ్మద్ ఇబ్రహీం ఉదారత చాటుకున్నాడు. మహమ్మద్ నగర్ మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామంలో నెల రోజుల కిందట నూతనంగా అంజనేయస్వామి ఆలయాన్ని గ్రామస్తులు నిర్మించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న మహమ్మద్ ఇబ్రహీం సొంత స్థలాన్ని గ్రామస్తులు కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి 4గుంటల పట్టాభూమిని విరాళంగా రాసి ఇచ్చారు. ఈసందర్భంగా ఇబ్రహీంను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో పెద్దలు శ్రీధర్‌రెడ్డి, సాయాగౌడ్, రఫీక్, ఏముల. కాశీరాం, రాజు, సాయిలు, హన్మంతు తదితరులు ఉన్నారు.

కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు మంత్రి జూపల్లికి ఆహ్వానం



బాన్సువాడ : బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లి వేడుకలను రావాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మంగళవారం ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 24న కళాశాలలో నిర్వహించే సిల్వర్ జూబ్లి వేడుకలను ముఖ్య అతిథిగా రావాలని మంత్రిని ఆహ్వానించారు. మైనార్టీ నాయకులు ఖలేక్ ఉన్నారు.

తెలుగు భాష కోసం తెరవే దశల వారీ ఉద్యమం



కామారెడ్డి అర్బన్: తెలుగు భాష మనుగడను కనుమరుగు చేసే చర్యలు నిలిపివేయాలని తెలంగాణ రచయితల వేదిక (తెరవే) డిమాండ్ చేసింది. తెరవే జిల్లా అధ్యక్షుడ గఫూర్ శిక్షక్, ఉపాధ్యక్షులు వై.గంగప్రసాద్, ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్‌రాజ్‌లు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంటర్‌లో ద్వితీయ భాషగా సంస్కృతం నిబంధనకు నిరసనగా తాము వినతి పత్రం అందజేస్తున్నామన్నారు. తెలుగు భాష కోసం తెరవే దశల వారీ ఉద్యమం చేస్తుందన్నారు. తెరవే ప్రతినిధులు మంద పీతాంబర్, కాసర్ల రామచంద్రం, చంద్రకాంత్, తిరుపతిరావులు అన్నారు.

108లో మహిళ ప్రసవం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన పోచమ్మకాడి వర్ష మంగళవారం 108 అంబులెన్సులో ప్రసవించినట్లు సిబ్బంది తెలిపారు. సదరు మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఉదయం 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు. దాంతో 108 సిబ్బంది అయిలాపూర్‌కు చేరుకొని వర్షను లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. పీహెచ్‌సీలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో వైద్యురాలు హిమబిందుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వైద్యురాలు సైతం ఇటీవల డెలివరీ కావడంతో సెలవుల్లో ఉంది. పిహెచ్‌సీలో డ్యూటీలో ఉన్న వారు లేకపోవడంతో వర్ష 108లోనే ప్రసవించినట్లు తెలిపారు. తల్లి బిడ్డలను అదే 108లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాధితురాలు కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాఠశాలలో వ్యాసరచన పోటీలు



బాన్సువాడ : పట్టణంలోని వినాయక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గంగాధర్‌గౌడ్, యువజన సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు రవీందర్, కల్పన, వసంత, ప్రవీణ, శోభరాణి ఉన్నారు.

ఇంటర్‌లో సత్తాచాటిన మోడల్ విద్యార్థులు



సుపూర్ణ, ఎంపీసీ, 970/ 1000 | మంగళ హర్షిక, 957/1000, బైపీసీ | స్పందన, ఎంఈసీ 713/ 1000, | అర్మల దీక్షిత, 909/1000,సీఈసీ | బల్ల పూజ, 445/470, ఎంపీసీ | టి.సాహితి, 434/440, బైపీసీ | మద్దెల సింధు 477/500, సీఈసీ



బి.అంజలి, 912/ 1000, ఎంపీసీ | కే.హారిక, 446/470, ఎంపీసీ | దిల్‌నాజ్, 959/1000, బైపీసీ | శ్రీఅర్చన, ఎంపీసీ, 957/ 1000 | ప్రమోద్, 951/1000, బైపీసీ | గణేష్, 394/440, బైపీసీ | అక్షర 383/470, ఎంపీసీ



అంగోత్ జ్యోతి, 992/100, బైపీసీ | నేనావత్ మీనాక్షి, 957/100, ఎంపీసీ | గంధం తేజశ్రీ, 984/1000, బైపీసీ | పెర్‌శెట్టి ప్రణీత, 981/1000, ఎంపీసీ

సదాశివనగర్/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి/బాన్సువాడ రూరల్: ఇంటర్ ఫలితాలు మంగళవారం వెలువడగా, ఈఫలితాల్లో మోడల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సదాశివనగర్‌లోని మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు గతేడాది కంటే ఈ సారి మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఫస్టియర్‌లో 53 శాతం, సెకండియర్‌లో 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట మోడల్ కళాశాలలో ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు 40శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.కళాశాలలో మొదటి సంవత్సరంలో 67మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 28మంది విద్యార్థులు పాసయ్యారు. అత్యధిక మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు ఇతర అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఎల్లారెడ్డి మోడల్ కళాశాలలో 65శాతం ఉతీర్ణత సాధించనట్లు ప్రిన్సిపల్ తోటగాంధీ తెలిపారు. బాన్సువాడ మండలం కొత్తబాది మోడల్ స్కూల్, కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 106మంది విద్యార్థులకు గానూ 77మంది పాసవడంతో 71.69శాతం ఫలితాలు నమోదు అయ్యాయి. మండలంలోని కొయ్యగుట్టలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సెకండియర్‌లో 75శాతం ఫలితాలు రాగా, ఫస్టియర్‌లో 60శాతం ఫలితాలు వచ్చినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీబాయి తెలిపారు.

బాన్సువాడ విద్యార్థుల ప్రభంజనం



గైని హిందు, 957/1000, ఎంపీసీ | మల్లైక కీనైన్, 985/1000, బైపీసీ | భావన, 435/440, బైపీసీ | శిరీష 494/500, ఎంపీహెచ్‌డబ్ల్యూ



శివాని 984/1000, ఎంపీహెచ్‌డబ్ల్యూ

బాన్సువాడ : బాన్సువా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో గైని హిందూ (957) మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. హిందూను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ఠాగూర్ కళాశాలలో..

ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఠాగూర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో మల్లైక కీనైన్ 985/1000 మార్కులు, సీఈసీలో శివకుమార్‌కు 944/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మైశయ్య తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో స్వాతి చందన 448/470 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

భారతరత్న జూనియర్ కళాశాలలో..

భారతరత్న కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో భావనకు 435/440 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సంహిత రెడ్డికి 456/470 మార్కులు సాధించినట్లు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఫిర్దోస్‌కు 978/1000 మార్కులు, ఎంపీసీలో స్నేహిత్‌కు 975/1000 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందించారు.

రేణుక వొకేషనల్ కళాశాలలో..

బాన్సువాడ రేణుక వొకేషనల్ కళాశాలకు చెందిన శిరీష ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో 494/500 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో శివానికి 984/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మహేందర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ప్రతిభ చూపిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



కే సింధూజ, 914/1000, బైపీసీ | పురి సాయికృష్ణ, 974/1000, ఎంపీసీ | అక్షయ, 950/1000, ఎంపీసీ | సావిత్రి, 460/500, సీఈసీ



స్రవంతి, 386/440, బైపీసీ | గోతి అశోక్, 953/1000, ఎంపీసీ | మహ్మద్ అవైస్, 984/1000, ఎంపీసీ | మదిహా బేగం, 933/1000, బైపీసీ



ఎస్ మనీష్ 974/1000, బైపీసీ

దోమకొండ/రామారెడ్డి/తాడ్వాయి/గాంధారి/మద్నూర్/బిచ్కుంద : దోమకొండ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72 మంది విద్యార్థులకు గాను 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 58శాతం పాసైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శంకర్ తెలిపారు. అలాగే స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చైతన్య సుధ తెలిపారు. రామారెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. తాడ్వాయిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో161మందివిద్యార్థులకుగాను 16మంది ఉత్తీర్ణత సాధించడంతో 10శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఫస్టియర్‌లో 75శాతం, సెకండియర్‌లో 70శాతం ఉత్తీర్ణత నమోదైంది.గాంధారి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 38 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం తెలిపారు. మద్నూర్ రాంసుఖ్ బాల్‌ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 23.25 శాతం, సెకండ్ ఇయర్‌లో 49.15 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ తెలిపారు. బిచ్కుంద జూనియర్ కళాశాలలో విద్యార్థులు 31.5 శాతం ఉత్తీర్ణత సాధించారు.

భిక్కనూరు: మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 60 మంది విద్యార్థులకు గాను 50మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 128 మంది విద్యార్థులకు గాను 116 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 34 మంది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 43 మంది విద్యార్థులకుగాను 15 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

లింగంపేట ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు



సురేశ్, 976/1000, బైపీసీ | సరిత 966/1000, బైపీసీ | రిజ్వాన్ ఉల్ హక్, 938/1000, ఎంపీసీ | శివ, 426/440, బైపీసీ



మంజుల 424/470, ఎంపీసీ

లింగంపేట(ఎల్లారెడ్డి): ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 49 మంది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 62 మంది పరీక్షలు రాయగా 59 మందితో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేకాధికారి వాసంతి తెలిపారు. మైనార్టీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం 34 మంది పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 37 మంది పరీక్షలు రాయగా 37 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్ తెలిపారు.

ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు..

కామారెడ్డి టౌన్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారు. విద్యార్థులు కళాశాల యజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సాందిపని కళాశాలలో...

ఇంటర్మీడియట్ సెకండియర్‌లో ఎంపీసీలో రచన, నేహా 994, అమూల్య, విష్ణుప్రియాలు 993 మార్కులు, బైపీసీలో సాయి రిశ్వితరెడ్డి 993, భాగ్యలక్ష్మి 992, సీఈసీలో ఫర్హానబేగం 980, అక్షిత్‌రెడ్డి 976, ఎంఈసీలో కేశవ్‌జాజు 900 మార్కులు సాధించారు. అలాగే ఫస్టియర్‌లో ఎంపీసీలో మాన్యశ్రీ 467, మహతి, హర్షితలు 46 మార్కులు, బైపీసీలో అస్మాజబీన్ 436, విశాలాక్షి 433, సీఈసీలో సాత్మిక 491, టిమోతి 484 మార్కులు సాధించారు. వీరిని కళాశాల యజమాన్యం బాలాజీరావు, పెంటయ్య, రాజేశ్వర్‌రావు తదితరులు అభినందించారు.

ఎస్ఆర్‌కే, వీఆర్‌కే జూనియర్ కళాశాలలో...

జిల్లా కేంద్రంలోని వీఆర్‌కే జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో బైపీసీలో ఏ. పూర్వజ 994, ఎంపీసీలో విద్వేష్ 993, సీఈసీలో నందిని 935 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో మైథిలి 467, బైపీసీలో నవోదయ 434, సీఈసీలో అనన్య 491, వొకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో అఖిల 496, ఎంఎల్‌టీలో ప్రభంజన్ 488, ఈటీలో జస్వంత్ 464 మార్కులు సాధించారు. ఎస్ఆర్‌కే కళాశాలలో ఎంపీసీలో ఇందువర్ష 991, శ్రీ చరణ్ 464 మార్కులు సాధించారు. వీరిని కళాశాల యజమాన్యం జైపాల్ రెడ్డి, దత్తు, లెక్చరర్లు అభినందించారు.

శ్రీ ఆర్యభట్ట కళాశాలలో...

సెకండియర్ ఎంపీసీలో వైష్ణవి 992, హరిదీప్ 990, ఫస్టియర్‌లో ఎంపీసీలో నిమిత, సంజన, అనుప్ రెడ్డి, రుచిత, విన్మూతలు 463 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల యజమాన్యం గురువేందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డిలు అభినందించారు.

సత్తా చాటిన విద్యార్థినులు



గివారీ హర్షిత, 466/470, ఎంపీసీ | స్వాజిత విశ్వమిత్రి, 461/470, ఎంపీసీ | గుర్రాల గ్రీష్మ, 464/470, ఎంపీసీ

కామారెడ్డి రూరల్/రాజంపేట : కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి(కె) గ్రామానికి చెందిన గుర్రాల గ్రీష్మకు మంగళవారం వెలువడిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకుగాను 464 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచింది. కామారెడ్డి పట్టణంలోని శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజీలో చదువుతున్న గ్రీష్మ ఎంపీసీలో మంచి మార్కులు తెచ్చుకోవడంతో గ్రామస్తులు, కాలేజీ యాజమాన్యం గ్రీష్మను అభినందించారు. రాజంపేట మండలానికి చెందిన విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు.

కార్మికశాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



బాన్సువాడ రూరల్: మండల కేంద్రంలోని తాడ్కోల్ చౌరస్తాలో మంగళవారం భవన, ఇతర నిర్మాణరంగాల కార్మికశాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కోటేశ్వర్లు చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు, సామాన్య ప్రజల కోసం చల్లటి నీటిని అందించడానికి ప్రారంభించిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఇబ్రాహీం, జుబేర్,జూనియర్ అసిస్టెంట్ సతీష్‌రెడ్డి, షేక్ దావూద్, అబ్దుల్ రజాక్ , కార్మికులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వరాలయం హుండీ లెక్కింపు



భిక్కనూరు: మండలంలోని శ్రీసిద్ధరామేశ్వరాలయం హుండీని మంగళవారం లెక్కించారు. 110 రోజులకుగాను హుండీ ఆదాయం రూ. 3,63,562 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయరామరావు, ఈవో శ్రీధర్, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఆలయ పూజారులు సిద్దగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలి



చిన్నమల్లారెడ్డిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కామారెడ్డి రూరల్/నాగిరెడ్డిపేట/భిక్కనూరు/మాచారెడ్డి : కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ప్లాస్టిక్ సంచులు వద్దు–బట్ట సంచులు ముద్దు అనే నినాదంతో విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని, మొక్కలను సంరక్షిస్తేనే మాన మనుగడ సాధ్యమవుతుందని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద శివారులో గల బృహత్ పల్లెప్రకృతివనంలో గ్రామస్తులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షిస్తామని గ్రామస్తులచేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ యునివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో ధరిత్రి దినోత్సవాన్ని ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సౌత్‌క్యాంపస్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. మాచారెడ్డి మండలం ఘన్ పూర్ ఉన్నత పాఠశాలలో ధరిత్రి దినోత్సవాన్ని స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు, చెట్లకు బార్కోడ్ డిజిటల్ సమాచారం నిమిత్తం ప్రతి చెట్టు పైన క్యూఆర్ కోడ్ పేపర్ అతికించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

27న మోడల్ స్కూల్ పరీక్ష

మద్నూర్(జుక్కల్): ఈ నెల 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మండలంలోని మేనూర్‌లోని మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ నర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతు ఆరవ తరగతిలో వంద సీట్లకు గాను, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఆన్‌లైన్‌లో మోడల్‌లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్‌లు అందుబాటులో ఉన్నాయని డౌన్‌లోడ్ చేసుకోవచ్చాన్నరు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాచారెడ్డి: అపరిష్కృతంగా ఉన్న బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంది సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పాల్వంచ మండలం మంథన్ దేవునిపల్లిలో బీడీ కార్మికులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు రాజమణి,లక్ష్మీ,బాలమణి,రాధ,కళావతి, రాజవ్వ ఉన్నారు.

పాడిపశువుల పెంపకంపై దృష్టి పెట్టాలి



లింగంపేట/ఎల్లారెడ్డిరూరల్/ భిక్కనూరు: రైతులు పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని మండల పశువైద్యాధికారి దేవేందర్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలో వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్యశిబిరంలో ఆయన పాల్గొన్నారు.లింగంపేట మండలం మెంగారం గ్రామంలో మంగళవారం మండల పశువైద్యాధికారి హన్నాహ జాన్సన్ పశువులకు వైద్య పరీక్షలు చేశారు. అలాగే వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్ చేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్, వెల్లుట్లపేట గ్రామాలలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు వెటర్నరీ డాక్టర్ అర్చన తెలిపారు.ఈకార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన నాగయ్య అనే వ్యక్తికి ఎస్సై మహేష్ మంగళవారం ఆర్థిక సహాయంతో పాటు రగ్గులను అందించారు. ఈనెల 13న నాగయ్యకు చెందిన నివాసపు గుడిసె గ్యాస్ సిలిండర్ పేలడంతో కాలిపోయింది. దీంతో స్పందించిన ఎస్సై బాధితుడికి ఆర్థిక సహాయంతో పాటు రగ్గులను అందించారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

లింగంపేట/ నిజాంసాగర్ : లింగంపేట మండలం మోతె శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టికలను తనిఖీ చేశారు.ఉపాధి పనులకు వచ్చిన కూలీ హాజరును మస్టర్లల్లో నమోదు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. జుక్కల్ మండలం బంగారుపల్లె గ్రామంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.